# వెన్నెల్లో తాజ్‌మహల్

## జాలాది రత్నసుధీర్

"ఇంత హఠాత్తుగా వెన్నెల్లో తాజ్‌మహల్ చూడాలనే కోరికెందుకు కలిగింది మమ్మీ?" కుతూహలంగా అడిగింది అంకిత.

"అక్కడికెళ్లాక తెలుస్తుందిలే" మర్మగర్భంగా అంది తల్లి జానకమ్మ.

"ఏమో మమ్మి ఈ నెలాఖరుకల్లా మా ప్రాజెక్టు పూర్తి కావాలి. నువ్వు హఠాత్తుగా ప్రోగ్రాం పెట్టావు. అతి కష్టం మీద రెండు రోజులు సెలవు దొరికింది."

జానకమ్మ నవ్వి ఊరుకుంది. జానకమ్మ హైదరాబాద్ కె.ఎన్.ఆర్. కాలేజీలో హిస్టరీ లెక్చరర్. ఇరవై సంవత్సరాల క్రితమే భర్త నుండి విడాకులు తీసుకుంది. అప్పటికి అంకిత వయస్సు ఎనిమిది సంవత్సరాలు. కూతుర్ని మంచి క్రమశిక్షణతో పెంచింది. అంకిత ఐ.ఐ.టి.లో సీటు సంపాదించి ఇంజనీరింగ్ పూర్తి చేసింది. వెంటనే ఢిల్లీలో ఒక బహుళజాతి కంపెనీలో ఉద్యోగం వచ్చింది. ఒక సంవత్సరం ఉద్యోగం చేసాక ఢిల్లీలో స్థిరపడిన ఒక తెలుగు వారి నుండి మంచి సంబంధం వస్తే ఘనంగా పెళ్ళి జరిపించింది జానకమ్మ. అంకిత భర్త సురేష్ కూడా ఢిల్లీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీరు.

కథ

కానీ అంకిత, సురేష్ నాలుగేళ్ళు మాత్రమే కలిసి ఉన్నారు. తీవ్ర మనస్పర్థలతో భర్త నుండి విడిపోయి ఒక్కతే ఢిల్లీలో ఉద్యోగం చేసుకుంటుంది అంకిత.

అధ్యాపక వృత్తిలో ఉండటం వల్ల దసరా, సంక్రాంతి, వేసవి సెలవుల్లో ఢిల్లీకి వచ్చి కూతురితో కొన్ని రోజులు గడపడం జానకమ్మకి ఒక ఆనవాయితి.

ఇరవై సంవత్సరాల క్రితం భర్త నుండి విడిపోయిన జానకమ్మ రెండు సంవత్సరాల క్రితం భర్త నుండి విడిపోయిన అంకిత తమ నిర్ణయం సరైనదేని గట్టిగా నమ్ముతారు. పైగా తల్లీ కూతుర్లు ఒకర్నొకరు సమర్థించుకుంటారు.

హిస్టరీ లెక్చరర్ అవటం వలన జానకమ్మకి చారిత్రక కట్టడాలు చూడటం ఇష్టం. ఢిల్లీ నుండి ఆగ్రా ప్రయాణానికి బయలుదేరుతూ యాత్రా విశేషాలు రాసుకోవటానికి రెండు తెల్ల కాగితాలు కావాలని అంకితను అడిగింది జానకమ్మ.

"ఎందుకు మమ్మీ, మా డాడీ గానీ గుర్తుకు వచ్చారా? ఇంతకు ముందు మా డాడీ గుర్తుకు వచ్చినప్పుడల్లా తెల్ల కాగితం మీద ఆయన దుర్గుణాలన్నీ రాసి, వాటిని చదువుకొని ఆయన జ్ఞాపకాన్ని చెరిపేసుకునేదాన్నన్నావుగా" జోక్ చేసింది అంకిత.

"నువ్వు కూడా ఒక వైట్ పేపర్ పర్సులో పెట్టుకొని సురేష్ దుర్గుణాలన్నీ రాసి పెట్టుకో. సురేష్ గుర్తుకు వచ్చినప్పుడల్లా ఆ దుర్గుణాల్ని చదువుకుంటే అతన్ని త్వరగా మర్చిపోవచ్చు" తిరిగి జోక్ చేసింది జానకమ్మ.

"మా నాన్నగారి సంగతి నాకు తెలియదు కానీ సురేష్ దుర్గుణాలు రాయాలంటే ఒక పేపర్ చాలదు. ఒక నోట్‌బుక్ కావాలి" అంటూ నవ్వింది అంకిత. ఇంతలో బస్సు వచ్చి వారిని పిక్ అప్ చేసుకుంది.

ముభావంగా ఏదో ఆలోచించుకుంటూ కూర్చొన్నారు ఇద్దరూ. వారి నాలుగు గంటల ప్రయాణంలో మాట్లాడుకుంది చాలా తక్కువ.

బస్సు ఆగ్రా చేరేటప్పటికి చీకటి పడింది. తాజ్ మహల్‌కి కొద్ది



దూరంలో బస్సు ఆగింది. దిగి కొద్దిదూరం నడవగానే దూరంగా తాజ్‌మహల్ కనిపిస్తుంది. ఆ వెన్నెల కాంతిలో అద్భుతంగా మెరిసిపోతుంది. చంద్రుడు స్వయంగా దిగివచ్చి యమునా నదీ తీరాన తపస్సు చేసుకుంటున్నట్లుగా వుంది ఆ దృశ్యం. తల్లీ కూతుళ్ళ మైమరచి





చూస్తున్నారు. తాజ్‌మహల్ వద్దకు చేరుకొని లాన్‌లో ఓ పక్కగా కూర్చొని రిలాక్స్ అవుతున్నారు.

"మమ్మీ, తాజ్‌మహల్ కట్టి 350 సంవత్సరాలైనా ఈ మధ్యే కట్టినట్లు కొత్తగా వుంది కదూ!" అంటూ తల్లివైపు చూసింది అంకిత.

"ఏంటి మమ్మీ ఏదోలా ఉన్నావు, ఒంట్లో బాగోలేదా?"

తల్లి నుండి ఎటువంటి సమాధానం రాలేదు.

"వెన్నెల్లో తాజ్‌మహల్ చూడాలని ఎంతో కోరుకొని వచ్చావు కద మమ్మీ. మరి ఎందుకంత డల్‌గా ఉన్నావు. కొంచెంసేపు తాజ్‌మహల్‌ని కన్నార్పకుండా చూస్తే నీరసం మొత్తం మాయమైపోతుంది".

"నీకంతగా నచ్చిందా కన్నా"

"ఔను మమ్మీ, వెన్నెల్లో తాజ్‌మహల్ చూడాలని నువ్వు కోరుకున్నావని, నీ కోసం వచ్చాను. కానీ వచ్చాక నీకంటే నేనే ఎక్కువ ఎంజాయ్ చేస్తున్నాను".

"ఎంతోమంది మనసులను గెలుచుకోబట్టే కదమ్మా ప్రపంచ వింతల్లో ఒకటిగా తన స్థానం నిలబెట్టుకోగలిగింది" వంత పాడింది జానకమ్మ.

"అందుకే దీనిని ప్రేమికుల సౌధం అంటారు. ఇది ప్రేమకు చిహ్నం" అంది అంకిత.

"కాని నేను దీనిని దంపతుల సౌధం అంటాను. ఇది దాంపత్యానికి చిహ్నం".

"ఏంటి మమ్మీ, ఇవాళంతా కొత్తగా మాట్లాడుతున్నావు."

ఔనమ్మా, ప్రేమికుల బంధంలో ప్రేమ ఉండవచ్చు, మోహం ఉండవచ్చు. కానీ దంపతుల మధ్య ప్రేమే గానీ మోహానికి స్థానం లేదు".

"అలా కాదు మమ్మీ, షాజహాన్ భార్య ముంతాజ్ బేగమ్ ఒక అద్భుత సౌందర్య రాశి, ఆమె చనిపోయిన తరువాత ఆమె అందమైన రూపాన్ని స్మరించుకొంటూ, ఆమెకు గుర్తుగా అందమైన తాజ్‌ను నిర్మించాడు".

"నేను హిస్టరీ లెక్చరర్ నీకు తెలుసుకదమ్మా. నాకు నువ్వు చరిత్ర పాఠాలు చెబితే ఎలా? "ముంతాజ్ తన 14వ కాన్పులో ప్రసవానంతరం మరణించింది"

"ఔనా మమ్మీ?" ఆసక్తిగా అడిగింది అంకిత.

అంతటి సుదీర్ఘ దాంపత్యంలో ఆమె సౌందర్యంలోని అణువణువుని ఆస్వాదించాక ఏ భర్తకైనా ఇంకా మోహం ఉంటుందంటావా."

"షాజహాన్ మహా చక్రవర్తి. ఆయన కోరుకుంటే ప్రపంచంలో ఏ మూలనుండైనా కావాలనుకున్న సౌందర్యవతిని తనకు భార్యగా చేసుకోగలడు. కానీ చనిపోయిన ముంతాజ్‌ను తలచు కుంటూ కొన్ని నెలలపాటు దుఃఖంతో ఏకాంత జీవనం గడిపినట్లు చరిత్ర చెబుతుంది" వివరంగా చెప్పారు జానకమ్మ.

"ఎన్నో యుద్ధాలు చేసి ఎంతో రక్తపాతాన్ని చూసిన చక్రవర్తిలో ఇంతటి సున్నితత్త్వం ఆశ్చర్యంగా ఉంది మమ్మీ."

"ప్రేమికుడు భర్తగా మారితే ఆ స్త్రీ అదృష్టవంతురాలే కానీ భర్తే ప్రేమికుడిగా మారటం ఏ స్త్రీకైనా గొప్ప వరం" అని ఆమె చెపుతుంటే ఆ తల్లి కళ్ళలోకి అలాగే చూస్తుంది అంకిత.

"షాజహాన్ భర్తగా మారిన ప్రేమికుడు. ప్రేమికుడిగా మారిన భర్త" ఉద్వేగంతో అంది జానకమ్మ.

**"ఆయన చాలా అందగాడు, కాబట్టి స్త్రీలు ఆకర్షితులవుతారని నా అభిప్రాయం. ఆయన్ని ఒక తాగుబోతుగా ఊహించుకున్నాను. మద్యానికి బానిసైన వ్యక్తికి పర స్త్రీ వ్యామోహం ఉండే ఉంటుందని అనుమానం. కానీ ఆయన, నేను విడిపోయాక ఆయన గురించి వాళ్ళ ఆఫీసులో వాకబు చేశాను వాళ్ళు చెప్పినదాన్ని బట్టి ఆయనకు ఆ బలహీనత లేదు".**

"ఏమిటి మమ్మీ, ఇవాళ చరిత్రతో పాటు కవిత్వం కూడా చెబుతున్నావు?" అంటూ గలగల నవ్వేసి పర్సులోంచి రింగవుతున్న సెల్ ఫోన్ తీసి రెండు మాటలు మాట్లాడి మళ్లా పర్సులో పెట్టేసింది అంకిత.

సెల్‌ఫోన్ బయటకు తీస్తున్నపుడు అంకిత పర్సులోంచి మడతపెట్టి ఉన్న కాగితం కింద పడింది. ఆ కాగితాన్ని చేతిలోకి తీసుకొని చూస్తున్నది తల్లి ఢిల్లీలో బయలుదేరినపుడు తన భర్తలో తనకి నచ్చని లక్షణాలు రాయటానికి పర్సులో పెట్టుకొన్న కాగితం అది.

"నువ్వేం రాశావో నేను చదవొచ్చా కన్నా" కాగితం మడతలు తీస్తు అడిగింది తల్లి.

"నీకు తెలియని రహస్యాలేముంటాయి మమ్మీ?"

కాగితం తెరిచి చదవబోతుంది తల్లి. కానీ ఆశ్చర్యం కాగితం మీద ఒక వాక్యం కూడా రాసి లేదు.

"ఏమ్మా! నాలుగు గంటల ప్రయాణంలో నీ భర్తలో నీకు నచ్చని దుర్గుణాలు కూడా వ్రాయలేకపోయావు".

"ఎంతగా ఆలోచించినా ఇదీ అని ఎత్తిచూపే దుర్గుణం ఏమీ గుర్తుకు రావటం లేదు మమ్మీ"

"మీ ఆయనకి తాగే అలవాటుందన్నావుగా అది దుర్గుణం కాదా"?

"పెళ్ళైన కొత్తలో స్నేహితులు పార్టీ ఇవ్వమని ఒత్తిడి చేస్తే వారితో కలిసి మందు తీసుకుని ఇంటికి వచ్చారు. నేను చాలా రాద్ధాంతం చేసాను. తనకు అసలు అలవాటులేదని, కంపెనీ కోసం తీసుకున్నానని ఎంతో సర్దిచెప్పారు. ఇంకెపుడు తాగనని మాట ఇచ్చారు. తరువాత ఎప్పుడు తాగి రాలేదు. ఐనా ఆయనతో కలిసి ఉన్న నాలుగు సంవత్సరాలు ఆయన్ని ఒక తాగుబోతుగానే చూసాను. నీ ముందు ఆయన్ని అలాగే చిత్రీకరించాను".

"నీ భర్తకు స్త్రీ బలహీనత కూడా ఉందన్నావుగా?"

"ఆయన చాలా అందగాడు, కాబట్టి స్త్రీలు ఆకర్షితులవుతారని నా అభిప్రాయం. ఆయన్ని ఒక తాగుబోతుగా ఊహించుకున్నాను. మద్యానికి బానిసైన వ్యక్తికి పర స్త్రీ వ్యామోహం ఉండే ఉంటుందని అనుమానం. కానీ ఆయన, నేను విడిపోయాక ఆయన గురించి వాళ్ళ ఆఫీసులో వాకబు చేశాను వాళ్ళు చెప్పినదాన్ని బట్టి ఆయనకు ఆ బలహీనత లేదు".

"ఐనా భార్య ముద్దు ముచ్చట గురించి ఏమీ ఆలోచించకుండా ఇంట్లో, ఆఫీసులో కంప్యూటర్‌కి అతుక్కుపోయే మనిషితో ఎలా కాపురం చేస్తావమ్మా?"

"ఆయన అంత కష్టపడింది ఫ్యామిలీ కోసమేగా మమ్మీ"

"అతని నుండి విడిపోయినందుకు బాధపడుతున్నట్లున్నావ్?"

"ఏమో మమ్మీ"!!!

"పెళ్ళైన తరువాత కొన్ని నెలలు చాలా హ్యాపీగా గడిపావు. ఆ తరువాత అతని గురించి ఎప్పుడూ అసంతృప్తి వ్యక్తపరుస్తుండేదానివి. ఎన్నో అవలక్షణాలున్న వ్యక్తిగా నీ కళ్ళకు కనపడేవాడు. అందుకే నేను నీకు అతని నుండి విడిపొమ్మని సలహా ఇచ్చాను."

"ఒక సానుకూల దృక్పథంతో ఆయన్ని ఎప్పుడూ చూడలేదు. ఎప్పుడు ఆయనలో లోపాలే చూసేదానిని. నెగిటివ్‌గా చూస్తే ఎవరైనా చెడ్డవారుగానే కనిపిస్తారు కద మమ్మీ?"

"దానికి కారణం ఎవరంటావ్?" రెట్టించింది జానకమ్మ.

"ఐతే నేను, లేదా ఆయనే"

"ఇద్దరూ కాదు"

"మరెవరు?"

"నీ తల్లి" - "మమ్మీ"

"నువ్వు సురేష్ గురించి అసహనం వ్యక్తపరిచిన ప్రతిసారి విషయాన్ని భూతద్దంలో చూపి అతని మీద అయిష్టం కలిగేలా చేసాను. నువ్వు ఎమోషనల్‌గా నా మీదే ఆధారపడాలని, నువ్వు నా నుండి దూరమవుతావనే అభద్రతా భావంతో అలా చేసాను." ఒక్కసారి తల్లి కళ్ళలోకి చూసింది అంకిత. అపరాధ భావంతో తల ప్రక్కకి తిప్పుకొంది జానకమ్మ.

"భర్త అంటే స్త్రీ యవ్వనాన్ని తన అవసరాలకు ఉపయోగించుకొని దానికి ప్రతిగా ఆమె కోరిన సౌకర్యాలు ఏర్పరిచే వ్యక్తిగా భావించేదానిని. అందుకే మీ నాన్నగారు నేను గొడవలు పడుతూనే జీవించాం. ఆయనలో ఒక్క మంచి లక్షణం నాకు కనపడలేదు. ఆయన్ని ఒక బాధ్యతలేని తండ్రిగా, భార్యను సుఖపెట్టలేని అసమర్థుడిగా, ప్రేమరహితుడిగా భావించాను.

సురేష్‌తో మాట్లాడలేదమ్మా ఈ రోజు మనం ఇక్కడకు వస్తున్నట్లు సెల్‌కి మెసేజ్ ఇచ్చాను. నిజానికి అతనితో మాట్లాడాలి అనుకున్నాను. కానీ నాలో ఏ తప్పుందని సురేష్ ప్రశ్నిస్తే నా దగ్గర సమాధానం లేదు. మీ పెంపకంలో మీ కూతురు ఇలా తయారయ్యిందని నన్ను విమర్శించినా నేను తట్టుకోలేను.



నీకు కూడా నీ తండ్రిపై అలాంటి అభిప్రాయాన్ని ఏర్పరిచాను. అలాంటి వాతావరణంలో పెరిగిన నీవు ఎంత మంచి భర్త దొరికినా అతన్ని పాజిటివ్‌గా చూడలేవమ్మా?"

"కారణాలు ఏమైనా అటు నువ్వు, ఇటు నేను ఒంటరి పక్షుల్లా మిగిలాము, కాదంటావా మమ్మీ?"

"కానీ అనుకోని విధంగా నా ఆలోచనల్లో బాగా మార్పు వచ్చిందమ్మా"

"ఏంటి మమ్మీ అది?"

"ప్రపంచ వింతల్లో ఒకటిగా తాజ్‌మహల్ ఎన్నికైనపుడు నా హిస్టరీ క్లాసులో విద్యార్థులు తాజ్‌మహల్ గురించి, షాజహాన్ గురించి, ముంతాజ్ గురించి, ఎన్నో ప్రశ్నలడిగేవారు. వారి డౌట్స్ క్లియర్ చేయటానికి లైబ్రరీకి వెళ్ళి రిఫరెన్స్ బుక్స్ చదువుతుంటే నాకు ఆశ్చర్యం వేసింది. పాలనలో సమస్యలతో, యుద్ధాలతో క్షణం తీరిక లేని చక్రవర్తి, తలచుకొంటే కోరిన స్త్రీని తన పడకగదికి రప్పించుకోగల వ్యక్తి 13 మంది పిల్లల్ని కని 14వ కాన్పులో భార్య చనిపోతే, ఆ బాధను భరించలేక కొన్ని నెలలపాటు ఏకాంత జీవనం సాగించి, ఆమె జ్ఞాపకార్థం చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే తాజ్‌మహల్ నిర్మించాడంటే ఒక భర్తలో ఎంతటి ప్రేమికుడుంటాడో నాకు జ్ఞానోదయం అయ్యింది. అప్పటి నుండి హైదరాబాద్‌లోని మన అపార్ట్‌మెంటులో జంటల్ని పరిశీలిస్తున్నాను. దంపతులు ఎంత సంతోషంతో ఉంటారో గమనిస్తున్నాను. నిత్యం గొడవలు పడే దంపతుల్లో వారి గొడవకు కారణం ఎంత సిల్లీగా ఉంటుందో కూడా గమనిస్తున్నాను" ఉద్వేగంతో చెప్పింది. "కానీ ఎక్కువ మంది భార్యలు వారి భర్తలు గురించి నెగెటివ్ కంప్లయింట్ చేస్తూనే ఉంటారు కద మమ్మీ."

"మగవాడు ఒక మూగవాడమ్మా, గుండె నిండా ప్రేమను నింపుకొని కూడా భార్యకు జీవిత కాలంలో ఒక్కసారి కూడా నువ్వంటే నాకిష్టం అని చెప్పలేడు. కుటుంబం కోసం పగలంతా కష్టపడి రాత్రి కొద్దిగా మందు తాగి ఇంటికి ఆలస్యంగా వచ్చి భార్య, పిల్లల ముందు తనని తాను చులకన చేసుకునే అమాయకుడు".

"మా నాన్నగారు కూడా మంచివారేనా మమ్మీ?"

"ఈ నాలుగు గంటల ప్రయాణంలో నీలాగే నేను ఆలోచిస్తూనే ఉన్నానమ్మా. మీ నాన్నగారిలో ఇదీ అని చెప్పటానికి ఒక్క దుర్గుణం గానీ, లేదా ఆయన్నుంచి విడాకులు తీసుకున్నందుకు నన్ను నేను సమర్థించుకొనే ఒక్క కారణం గానీ దొరకలేదు. నీ పర్సులో కాగితం ఎంత ఖాళీగా ఉందో నా పర్సులో కాగితం కూడా అంతే ఖాళీగా ఉంది చూడమ్మా" అంటూ ఆమె పర్సులోంచి తెల్ల కాగితం అంకితకు చూపించింది.

"ఇప్పుడు ఎంత బాధపడి ప్రయోజనం ఏముంది మమ్మీ?" అంకిత భోరున విలపించింది. అది బహిరంగ ప్రదేశమనే స్పృహ కూడా ఆమెకు లేదు. జానకమ్మ అంకితను సముదాయించటానికి కూడా ప్రయత్నించలేదు. ఎందుకంటే ఆ ఏడుపులో ఆ పశ్చాత్తాపంలో మనసు ప్రక్షాళనమవుతుంది. అలా ఏడ్చి ఏడ్చి కాసేపటికి అంకిత మౌనంగా ఉండిపోయింది.

ఎంత ప్రయత్నించినా, జానకమ్మ కళ్ళ నుండి కన్నీటి చుక్కలు జారకుండా ఆపుకోలేకపోయింది. కళ్ళు తుడుచుకుని, గుండె నిబ్బరం చేసుకుని "నీ ఏడుపు సీను అయిపోయినట్లేనా?" అంటూ నవ్వేసింది.

"నా బ్రతుకు నీకు నవ్వులాటగా వుంది" కోపంగా అంది అంకిత.

"ఇంతగా ఏడ్వవలసిన అవసరం భవిష్యత్తులో రాదు. నీ జీవితం ఒక కొత్త మలుపు తిరగబోతోంది".

"కొంపముంచి మళ్ళీ పెళ్ళి చేస్తావా మమ్మీ?"

"ఔనమ్మా, నీ గెస్ కరెక్టే, కానీ పెళ్ళికొడుకు మళ్ళీ సురేషే"

"అర్థమయ్యేలా చెప్పు మమ్మీ"

"సురేష్‌ని, నిన్నూ కలపటానికే నిన్ను ఇక్కడికి తీసుకువచ్చాను. ఈ తాజ్‌మహల్ సాక్షిగా నీభర్తను తిరిగి నీకు బహుమతిగా ఇవ్వబోతున్నాను"

"సురేష్‌తో మాట్లాడావా మమ్మీ? ఆయన ఇక్కడకు వస్తున్నారా?" ఆదుర్దాగా అడిగింది అంకిత.

"సురేష్‌తో మాట్లాడలేదమ్మా ఈ రోజు మనం ఇక్కడకు వస్తున్నట్లు సెల్‌కి మెసేజ్ ఇచ్చాను. నిజానికి అతనితో మాట్లాడాలి అనుకున్నాను. కానీ నాలో ఏ తప్పుందని సురేష్ ప్రశ్నిస్తే నా దగ్గర సమాధానం లేదు. మీ పెంపకంలో మీ కూతురు ఇలా తయారయ్యిందని నన్ను విమర్శించినా నేను తట్టుకోలేను. అందుకే సెల్‌కి మెసేజ్ ఇచ్చాను".

"సురేష్ మెసేజ్ చూసివుంటాడా, చూసినా ఇంత దూరం వస్తాడా?"

"అతని ప్రేమ నిజమే అయితే మెసేజ్ అతనికి చేరుతుంది. అతను తప్పకుండా ఈ పాటికి ఇక్కడికి వచ్చే వుంటాడు" భరోసా ఇచ్చింది తల్లి.

క్షణాలు లెక్కిస్తూ కూర్చుంది అంకిత. వస్తాడో, రాడో అని అనుమానం. వస్తే ఆ పరిస్థితిని ఎలా ఎదుర్కోవాలని ఆదుర్దా. చాలాకాలం తరువాత సురేష్‌ని చూస్తున్నాననే సంతోషం.

"మమ్మీ, సెల్ సైలెంట్ మోడ్‌లో లేదు కదా"

"లేదులే కన్నా"

కొన్ని క్షణాల తరువాత "మమ్మీ సెల్ ఫుల్ చార్జిలో ఉందా"

"నీ కోసం ఇంత దూరం వచ్చిన దానిని ఈ చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకోలేనా?"

ఇద్దరి మధ్య నిశ్శబ్దం - ఆ నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ మెసేజ్ అలర్ట్. ఆత్రంగా మెసేజ్ చదివింది అంకిత.

"మీ కోసం తాజ్‌మహల్ దగ్గరకు వచ్చాను. మీరెక్కడ ఉన్నారు?" అంకిత కళ్ళల్లో అద్భుతమైన మెరుపు ఆ వెన్నెల కంటె ప్రకాశవంతంగా కనిపించింది.

"సురేష్‌కి ఫోన్ చేసి మనం ఇక్కడ వున్నామని చెప్పు మమ్మీ"

"ఆగమ్మా, నాకు తెలుసు కదా" అని విలువైన వాటికోసం వెతకాలి అని మెసేజ్ ఇచ్చింది".

పది నిమిషాల తరువాత దూరం నుండి నడుచుకుంటూ వస్తున్న సురేష్ కనిపించాడు. వజ్రాన్ని పోగొట్టుకున్న వ్యక్తిగా చాలా ఆత్రంగా అంకిత కోసం వెతుకుతున్నాడు.

"చూడమ్మా, అతని కళ్ళల్లోకి చూడు నీమీద ఎంత ప్రేముందో తెలుస్తుంది. వెళ్ళి అతన్ని రిసీవ్ చేసుకో. నువ్వు ఎలాంటి సంజాయిషీ ఇవ్వవలసిన అవసరం లేదు. నీ కళ్ళలోని పశ్చాత్తాపం అతను గ్రహించగలడు."

పరిగెత్తుకుంటూ వెళ్ళి సురేష్ గుండెపై వాలిపోయింది అంకిత - అటు వెన్నెల కౌగిలిలో తాజ్‌మహల్, ఇటు సురేష్ కౌగిలిలో అంకిత. అప్పుడు జానకమ్మ కళ్ళలో తన తప్పును సరిదిద్దుకున్న తృప్తి.